

మెదడుకు పదును?

# కరెంట్ మీటర్

**1** అమెరికాలోని ఏ రాష్ట్రం అక్టోబర్ మాసాన్ని హిందూ వారసత్వ మాసంగా ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించింది?

**2** ప్రముఖ వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ (డబ్ల్యూడబ్ల్యూఈ) రెజ్లర్.. రే మిస్టీరియో సీనియర్ అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 20న మరణించాడు. ఆయన అసలు పేరేంటి?

**3** ఇటీవల అమెరికాలో జరిగిన మిస్ ఇండియా యూఎస్‌ఏ 2024 అందాల పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతి యువతి ఎవరు?

**4** ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ 21 భాషలకు సాహిత్య పురస్కారాలను ప్రకటించింది. ఇందులో చోటు దక్కించుకున్న తెలుగు రచయిత ఎవరు?

**5** ఇండియన్ సోషియాలజికల్ సొసైటీ (ఐఎస్ఎస్) ప్రతి సంవత్సరం అందించే లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు 2024 ఏడాదికి ఎవరికి ప్రకటించారు?

**6** తెలంగాణకు చెందిన ఓ గ్రామంలో 936 మంది స్త్రీలు హనుమాన్ చాలీసాపై కోలాటం ప్రదర్శన చేసి స్పిరిచ్యువల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్నారు. ఇది ఏ ఊళ్లో జరిగింది?

**7** సంతాన లేమికి ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్ లేదా టెస్ట్ ట్యూబ్ బేబీ) విధానం ఇప్పుడు అందుబాటులో ఉన్న ఓ పరిష్కారం. దీనికి ప్రత్యామ్నాయంగా పెరూ దేశంలో ఓ మహిళ సరికొత్త విధానంతో ప్రపంచంలో మొదటిసారి ఓ శిశువుకు జన్మనిచ్చింది. ఆ విధానం ఏది?

**8** ప్రపంచ సంగీత రంగంలో గ్రామీ అవార్డులు ప్రసిద్ధి చెందినవి. ఈ ఏడాది మూడు గ్రామీ పురస్కారాలను అందుకున్న భారతీయ సంగీత విద్వాంసుడు ఎవరు?

**9** అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తన పాలకవర్గంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విభాగంలో పాలసీ అడ్వయిజర్‌గా ఎంపిక చేసిన భారతీయ అమెరికన్ ఎవరు?

**10** తెలంగాణ కుటుంబ వాతావరణం నేపథ్యంగా వచ్చిన 'బలగం' సినిమాలో 'తోడుగా మాతోడుండీ... నీడగా మాతో నడిచీ...' పాట పాడిన బుర్రకథ కళాకారుడు ఇటీవల మరణించాడు. ఆయన పేరేంటి?



## జవాబులు

1. ఓహియో
2. మిగెల్ ఏంజెల్ లోపెజ్ డయాజ్
3. కేట్లిన్ శాండ్రా నీల్ (19)
4. పెనుగొండ లక్ష్మీనారాయణ ('దీపిక'– సాహిత్య విమర్శ)
5. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ గట్టు సత్యనారాయణ
6. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు
7. పెర్టిలో
8. తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (డిసెంబర్ 16న మరణించాడు)
9. శ్రీరామ్ కృష్ణన్
10. పస్తా మొగిలయ్య